

ఆదిదంపతుల కళ్యాణం కమనీయం..కడురమణీయం

కన్నులవిందుగా లయకారుని కళ్యాణోత్సవం

ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన మంత్రి కోమటిరెడ్డి

ప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన - ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప


# నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 18, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


### అణువణువు శివనామస్మరణతో

# మార్మోగిన చెర్వుగట్టు




**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త :** తెలగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న సుప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. పరశురాముడు స్థాపించిన పరమేశ్వరునికి మరెక్కడా లేని విధంగా రధసప్తమిరోజు శివపార్వతుల కళ్యాణోత్సం ప్రత్యేకంగా ఉన్న క్షేత్రంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుఝాము బ్రహ్మముహూర్తంలో ఆదిశక్తి పార్వతీ దేవి లయకారుడు రామలింగేశ్వర స్వాముల కళ్యాణమహోత్సవం శైవాగమ శాస్త్ర ప్రకారంగా వైభవంగా కన్నులవిందుగా నిర్వహించారు.

తెల్లవారుఝామున నయనానందకరంగా వివిధ రకాల పూలు మరియు విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో భక్త జనుల శివనామస్మరణల మధ్య అర్చకులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, డా॥నీలకంఠశివాచార్య మరియు ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మల పర్యవేక్షణలో అద్భుతమైన కళ్యాణ ఘట్టాన్ని భక్తజనులు తిలకించి ఆనందించారు.

9లో...

- విద్యుత్ సిబ్బందికి గృహజ్యోతి నమోదు బాధ్యతలు
- రేషన్, ఆధార్ కార్డు, సెల్ నంబర్ తప్పనిసరి
- అద్దెకుంటున్న వారి వివరాలు సైతం నమోదు
- ఉచితంపై జిల్లాలో అధికారుల బిజీబిజీ



### గడువులోపు

# కష్టమే...



**నల్లగొండ, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గృహజ్యోతి పథకం అమలుకు అడుగులు పడుతున్నాయి. వేసవికి ముందే 200 యునిట్లలోపు విద్యుత్‌ను వినియోగదారులకు ప్రభుత్వం చల్లటి కబురు చెప్పేందుకు సిద్ధమవుతోంది. గృహజ్యోతి అర్హుల వివరాల సేకరణ పక్రియను జిల్లా వ్యాప్తంగా అధికారులు ప్రారంభించారు. ఇందుకుకోసం అర్హుల వివరాల సేకరణకు స్పాట్ బిల్లింగ్ కార్మికులు, ఉద్యోగులను సిద్ధం చేశారు. స్పాట్ బిల్లింగ్ యంత్రంలో గృహజ్యోతి లబ్ధిదారుల వివరాల సేకరణకు గాను కొత్తగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను అప్‌లోడ్ చేశారు. ఈనెల 19వ తేదీలోగా నమోదు పూర్తి కావాలని ఆదేశాలు ఉండడంతో అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. అయినా గడువులోగా పూర్తి అయ్యే అవకాశాలు కనపించడం లేదు.

వివరాలు 2లో..

బలైన వర్గాల అభ్యున్నతికై నిర్ణయం

ఇచ్చిన హామీని నిలుపుకున్న కాంగ్రెస్

ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

బీసీలకు వరం అంటున్న నేతలు

### కులగణన ఆమోదంపై

# హర్షాతిరేకాలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** కింతకాలంగా బీసీలు చేస్తున్న ఆందోళనకు ఫలితం దక్కింది. ప్రతి సారి ఎన్నికలు వచ్చినప్పుడెల్లా బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆయా పార్టీల అగ్రనేతల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బీసీ నేతలు కోరుతూ వస్తున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం పైచిలుకు బీసీలు ఉన్నప్పటికి ఏ రాజకీయ పార్టీలు కూడా పూర్తి స్థాయిలో ప్రాధాన్యత కల్పించడం లేదని విమర్శలు వినిపించాయి. ఎట్టకేలకు వారు చేసిన పోరాటానికి ఫలితం దక్కింది. శుక్రవారం రాష్ట్ర శాసనసభలో కులగణనకు ప్రభుత్వం ఒకే చెప్పడంతో బీసీలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవంగా కులగణనకు శాసనసభ ఆమోదించింది. ఇక చట్టం చేయాల్సిందే మిగిలి ఉంది. త్వరలో చట్టం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని ఇదో అపురూపఘట్టమని, బలహీన బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని బీసీ నేతలు అంటున్నారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు బీసీలు, కాంగ్రెస్ పార్టీలోని బీసీ నేతలు సంబురాలు చేసుకున్నారు.

2వ పేజీలో...

### లక్ష్యాలను మధ్యలో

# వదిలివేయకుండా గమ్యం చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**మోత్కూర్ ప్రభాతవార్త:** లక్ష్యాలను మధ్యలో వదిలివేయకుండా గమ్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే విద్యార్థులకు సూచించారు. శనివారం మోత్కూర్ వై.జే.గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకు నిర్వహిచిన ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు.

8

# మైనింగ్ విస్తరణకు మెజార్టీ వ్యక్తుల ఆమోదం

- అభిప్రాయాలను యధాతథంగా పర్యావరణ శాఖకు పంపుతాం
- హాస్పటల్ ఏర్పాటుకు కృషి
- ప్రభావిత ప్రాంతాలకు మినరల్ ఫండ్
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకటరావు 16వ పేజీలో...



# కులగణన ఆమోదంపై హర్షాతిరేకాలు

మొదటి పేజీ తరువాయి

స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకోవడం అభినందనీయమంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులగణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీని నిలుపుకుని బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని అంటున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజల అభ్యున్నతికై కులగణన ఎంతగానో తోడ్పడుతుంది. అంతేకాకుండా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి అమలు పరిచేలా మంత్రి వర్గం ఫిబ్రవరి 04న సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కులగణన, సామాజిక ఆర్థిక ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ తీర్మాణం చరిత్రలో నిలిచిపోతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. తెలంగాణలో ఎన్నికల ప్రచార సభల్లో కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ బీసీ కులగణన చేపడతామని, ఇచ్చిన హామీని నిలుపుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. ఈ తీర్మాణానికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలపడంతో కొలిక్కి వచ్చింది. త్వరలో శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కులగణన పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి తీరింది. బలహీన వర్గాలను బలోపేతం చేయడం, వారిని పాలకులుగా తయారు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 50 శాతం పై చిలుకు ఉన్న బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కల్పించేందుకే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఓ మంచి నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబసర్వే చేపట్టినప్పటికి వివరాలను వెల్లడించలేదు. గతంలో యూపీఏ ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టింది. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ కులగణనకు సంబంధించిన వివరాలను ప్రకటించలేదు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణనకు ప్రభుత్వం ముందుకు రావడంతో బీసీనేతలు సంబురాలు చేశారు. బీసీ కమిషన్ సభ్యులు కూడా కులగణన బీసీలకు వరంగా మారుతుందని పేర్కొంటున్నారు. కులగణన లెక్కలు ప్రకటించగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను పెంచే అవకాశాలు ఉన్నాయి. బీసీల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు కులగణన తీర్మాణం ఎంతగానో ఉపయోగపడనుంది. విధివిధానాలను త్వరలోనే రూపొందించనున్నారు. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా విద్యావంతులు, మేధావులతో చర్చించి కులగణన బిల్లును చేసి బీసీలకు సబ్ ప్లాన్ కూడా తీసుకువచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పలువురు ప్రతిపక్ష నాయకులు మాత్రం కులగణనకు చట్టబద్దత కల్పిస్తేనే మంచిదంటున్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే చట్టబద్దత కల్పించాలని భావిస్తున్నారు. వెనుకబడిన వర్గాలు, రాజకీయంగా, సామాజికంగా ఎదిగేందుకు ఈ బిల్లు ఎంతగానో తోడ్పడనుంది. అంతేకాకుండా కులగణన చేపట్టేందుకు ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని పలు ప్రతిపక్ష పార్టీ నాయకులు కోరుతున్నారు. మైనార్టీ వర్గాలకు సైతం రిజర్వేషన్లు కల్పించాలని సూచిస్తున్నారు. కులగణనకు చట్టబద్దత కల్పించి విధివిధానాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

# 20క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



గరిడేపల్లి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : అక్రమంగా డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ ఎరుక సైదులు శనివారం విలేకరులకు తెలిపారు. గరిడేపల్లి శివారులో అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న వ్యాన్‌ను తనికి చేయగా అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు. పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పిండిప్రోలు పర్వతాలు అనే వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. వ్యాన్ డ్రైవర్ చిలకరాజు రాంబాబు తన యజమాని పర్వతాలు ఆదేశాల మేరకు మండలంలో గుగులోతు రాము అనే వ్యక్తి ద్వారా సర్వారంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని వ్యాన్‌లో మిర్యాలగూడకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ ఈట సైదులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గడువులోపు కష్టమే...

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ సిబ్బంది వివరాలు నమోదు చేసుకునేందుకు వచ్చినప్పుడు వినియోగదారులు తమ ఆధార్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్లు స్లిప్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఇటీవల ప్రజాపాలన అభయహస్తం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ సిబ్బందికి ప్రస్తుతం విధిగా వివరాలు అందజేయాలి. వినియోగదారులు దరఖాస్తు సమయంలో పొరపాటుగా వివరాలు అందజేసినా ఈ సమయంలో ఆయా వివరాలు సరిచేసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఒకే ఇంట్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ మీటర్లు ఉన్నా ఒకే మీటర్ ఈ పథకం వస్తుంది. ఒక వేళ ఆదే ఇంట్లో ఎవరైన అద్దెకు ఉంటే వారు వినియోగిస్తున్న యూనిట్లు కూడా నమోదు చేస్తారు. ఒకే ఇంట్లో రెండు మీటర్లుండి కుటుంబ సభ్యులు వేర్వురుగా ఉంటే రెండింటి వివరాలు సేకరిస్తారు.

## మార్గదర్శకాలు వస్తేనే స్పష్టత

జిల్లాలో గృహజ్యోతి పథకం కింద విద్యుత్ వినియోగదారుల వివరాల నమోదు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వస్తేనే స్పష్టత వచ్చే అవకాశముంది. ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్ పరిధిలో 100 యూనిట్లలోపు కరెంట్ వినియోగిస్తున్న ఎస్సీలకు ఎస్టీలకు ఇప్పటికే ప్రభుత్వం ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తోంది. వీరితో పాటు నాయీబ్రాహ్మణులు, దోబీ ఘాట్‌లకు సైతం ఉచితంగా అందజేస్తుంది. తాజాగా విద్యుత్‌శాఖ వినియోగదారుల నుంచి రేషన్, ఆధార్, మొబైల్ నెంబర్ల అనుసంధానంతో గృహ వినియోగదారుల అందరికీ 200 యునిట్లలోపు ఉచిత కరెంట్ అందుతుందా లేదా రేషన్‌కార్డు ఉన్నవారికి మాత్రమే వర్తింపజేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయం మేరకు ఆధారపడి ఉంది.

# ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన గుంత

## - పట్టించుకోని అధికారులు



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ పట్టణంలోని గాంధీపార్క్ వద్ద మేళ్లచెరువుకు వెళ్లే రహదారిలో రోడ్డుపై పెద్ద మాన్యువల్ గుంత ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది ఆటోలు, వాహనాలు ఈ రహదారి గుండానే వేపలసింగారం, మేళ్లచెరువు, చింతలపాలెం గ్రామాలకు వెళుతుంటారు. రోడ్డుపై ఉన్న ఈ మాన్యువల్ గుంతపై కప్పిన సిమెంట్ మూత పగిలి ప్రమాదకరంగా మారింది. ఏమరుపాటుగా ఉన్న ఎవరైనా ద్విచక్రవాహనదారులు పాదచారులు గుంతలో పడే ప్రమాదం ఉంది. త్వరలో మేళ్లచెరువు శివరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. దీంతో వేలాది మంది భక్తులు మేళ్లచెరువు వెళ్లేందుకు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు. అధికారులు వెంటనేఈ గుంతను పూడ్చి ప్రమాదాలబారి నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# తమ భూమిని ఆక్రమిస్తున్నారంటూ ఫిర్యాదు

కోదాడ రూరల్,ప్రభాతవార్త: తమ సామాజిక వర్గానికి ప్రభుత్వం కేటాయించిన భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని మున్సిపల్ పరిధిలోని తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గం ఆర్డీఓ, తహసిల్దార్‌లకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ కాలనీకి చెందినవారు మాట్లాడుతూ.. సుమారు 40 సంవత్సరాల క్రితం తమ్మర గ్రామానికి చెందిన కనగాల నరసింహారావుకు చెందిన సర్వే నెంబర్ 446/అ నాలుగున్నర ఎకరాల భూమిని ప్రభుత్వం నిర్ణీత మొత్తాన్ని చెల్లించి సేకరించినట్లు తెలిపారు. సదరు భూమిని తమ సామాజిక వర్గానికి కేటాయించి రెండున్నర ఎకరాలలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చారన్నారు. మిగిలిన రెండు ఎకరాల స్థలం ఆబాదిగా మిగిలిపోయింది. అన్నారు. భూమికి విలువ పెరగడంతో గ్రామానికి చెందిన కనగాల నరసింహారావు వారసులు కొండలరావు, సదరు భూమి తమది అంటూ ఆక్రమించేందుకు



ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులలో, ప్రజాప్రతినిధులలో పలుకుబడి ఉన్నవారు కావడంతో భూమిని ఆక్రమించేందుకు అక్రమ సర్వేలను చేయిస్తున్నారని వారు తెలిపారు. తమ భూమిని ప్రభుత్వమే కాపాడాలంటూ వారు ఆర్డీఓ, తహసిల్దార్‌లకు వినతిపత్రాలను అందించారు.

# మునగాల మండలం కోదండ రామాపురంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ



మునగాల ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంలో మొట్టమొదటిసారిగా కోదాడ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మునగాల మండలానికి రూ.2,50,00,000 నిధులను సాంక్షన్ చేశారు. ఇందులో భాగంగా కోదండరామాపురం గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లు శంకుస్థాపనకు మునగాల ఎంపీపీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు ఎలక బిందు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి కవిత, మాజీ సర్పంచ్ రమేష్, వార్డు మెంబర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నేడు నక్కగూడెంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

చింతలపాలెం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలపరిధిలోని నక్కగూడెం గ్రామంలో నేడు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఉదయం 10గం. 42ని.లకు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకుగాను దేవాలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శ్రీనాభిశిల, శ్రీజగదాంబిక, శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్, ఆంజనేయ, జీవధ్వజ, ఆలయశిఖర, ముత్యాల పరమేశ్వరి ప్రాణ ప్రతిష్ట మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటి, గ్రామప్రజలు, పెద్దలు తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ భక్తుల ప్రతిష్ట మహోత్సవ వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి దేవ దేవుళ్ల వారి ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటి సభ్యులు కోరారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

<u>చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:</u>

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985 86 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పదో తరగతి చదువుతూ మార్చిలో జరిగే వార్షిక పరీక్షలు రాయనున్న నేపథ్యంలో విద్యార్థులకు కావాల్సిన పరీక్ష సామాగ్రితో పాటు స్టడీమెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితంలో పరీక్షలు ఒక భాగమని వాటిని ఇష్టపడి చదివి అధిగమిస్తే ఉజ్వల భవిత మీ సొంతమవుతుందని పేర్కొన్నారు. పరీక్షలు మంచిగా రాసి ఉత్తమ ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, మాజీ సర్పంచ్ మర్రి జలందర్‌రెడ్డి, విద్యాకమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ పూర్వ విద్యార్థులు అవుల జానయ్య, కొయగూర సన్నీ, సప్పిడి మోహన్‌రెడ్డి, ఎద్దుల్ల ప్రభాకర్‌రెడ్డి, పొట్లపల్లి వెంకన్న, విద్యాసాగర్, సీనారెడ్డి, పానుగుల్ల వెంకటేశం, గంగాపురం భాస్కర్‌గౌడ్, మల్లయ్య, సువర్ణచారి, రవీందర్, పొట్ట శ్రీనివాస్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

<u>చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:</u>

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. హెచ్ఎంగా చరణ్‌తేజ్, విద్యాశాఖ మంత్రిగా మోక్షిత్ రాజ్, జెడ్పి చైర్మన్‌గా అజయ్, కలెక్టర్‌గా రణదీప్, అడీషనల్ కలెక్టర్‌గా అబుజార్, ఎంపిగా సాహునిర్మల్, ఎమ్మెల్యేగా జీవన్‌లతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా భోదించి తమ పాత్రలు చక్కగా పోషించారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అరూరి రాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు వలిగొండ సంగీత, స్వరూప, సుజాత, స్రవంతి, మాధవి, సుచిత్ర, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

<u>చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:</u>

చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. హెచ్ఎంగా ఆసియ, విద్యాశాఖ మంత్రిగా పాలెం భూమిక, జిల్లా కలెక్టర్‌గా పాలెం అక్షిత, జెడ్పి చైర్మన్‌గా పెద్దగోని రమాకాంత్, డీఈఓగా మునుకుంట్ల యశ్వశ్రీ, ఎంఈవోగా ఎరసాని శ్రీమంత్, ఎంపిడివోగా కొడతం శ్రావ్యశ్రీలతో పాటు ఉపాద్యాయులుగా పలువురు విద్యార్థులు పాఠాలు బోధించి తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఆగ్రామానికి చెందిన న్యాయవాది ఎరసాని జంగయ్య కొనుగోలు చేసిన బహుమతులను ప్రధానోపాధ్యాయులు సోమగాని సైదులుతో కలిసి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చేపూరి దయాకర్, సరిత, అనసూయ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

<u>గరిడేపల్లి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త</u>

మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఎంపిటిసి కడియం స్వప్నవెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు కెసిఆర్ నిండునూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ రాష్ట్ర ప్రజల కోసం చేసిన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం పండ్లు,స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో హుజుర్‌నగర్ మాజి మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి,గరిడేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ప్రధాని సైదులు, మాజి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు జోగు అరవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శి మన్సూరలీ, మాజి ఎంపిటిసి పెండెం వీరయ్యగౌడ్, మాజి సర్పంచు త్రిపురం సీతారాంరెడ్డి, మాజి ఉపసర్పంచు సైదాబీరాజమహ్మద్,సీనియర్ నాయకులు తొడేటి వెంకటేశ్వర్లు, సుందరయ్య, నగేష్,బండ్ల గోపాల్, వినోద్, మామిడి కరుణాకర్, చిట్యాల లింగయ్య, ప్రధాని వెంకన్న, లక్ష్మయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీకే యూత్ అధ్వర్యంలో కేసీఅర్ జన్మదిన వేడుకలు

<u>హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:</u>

హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీకే యూత్ అధ్వర్యంలో కేసీఅర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి యూత్ నిర్వాహకులు, నాయకులు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి కేసీఅర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, తిరుమలగిరి ఎంపీపీ భగవాన్‌నాయక్, అల్లి పెద్దిరాజు, ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, మున్నా, వడ్డే సతీష్‌రెడ్డి, బందిలి పెదసైదులు, అంజాద్‌ఖాన్, జలీల్, హుస్సేన్, మక్బూల్, జానీ,బండి రమేష్, మద్దిమడుగు మార్క్, చారి, తిరుమల్, బిజిలి సుధాకర్, కంచుకొమ్ముల నర్సింహా పాల్గొన్నారు.



## 21లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త : తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్‌మీడియట్ 2023 -2024 విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులు, గతంలో ఫెయిలైన విద్యార్థులు వార్షిక పరీక్షలు రాసేందుకు పరీక్ష ఫీజును ఈ నెల 21 లోపు చెల్లించాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైనం శోభన్‌భాబు తెలిపారు. 10వ తరగతికి సంబంధించి ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.100, ఇంటర్మీడియట్ సబ్జెక్టుకు రూ.150 పరీక్ష ఫీజు చెల్లించాలని అన్నారు. వివరాలకు విద్యార్థులు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

<u>చిట్యాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:</u>



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ పుట్టిన రోజును బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్దుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గౌడ్, పల్లపు బుద్దుడు రూపని యాదయ్య, గోపగోని నరసింహగౌడ్, బొలుగూరి సైదులు, బోయ స్వామి తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

<u>చిట్యాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:</u>



నమ్మిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. చిట్యాలకు చెందిన గుండెబోయిన శ్రీను 45 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంకు గురై చికిత్స పొందుతున్నాడు. శ్రీనుని పరామర్శించి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, మాజీ వార్డు సభ్యులు రంగా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైకుంఠధామం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

<u>నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:</u>

నల్లగొండ పట్టణంలోని హిందూపూర్ వైకుంఠధామం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వైకుంఠధామం పనులను పరిశీలించారు. హిందూపూర్ వైకుంఠధామంలో అధునాతమైన సౌకర్యాలతో శవ దహన ఎలక్ట్రికల్ మిషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైకంఠధామంలో పూర్తిగా మొక్కలను నాటాలని తెలిపారు. ఈ వైకుంఠదామం సుమారు మూడు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంఠ పబ్లిక్ హెల్త్ ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు 12వ వార్డు కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

-ప్రారంభించిన ఎంపీటీసీ గడ్డం చంద్రారెడ్డి

మునగాల ప్రభాతవార్త:



బరాకత్ గూడెంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను బరాఖత్ గూడెంలో ముఖ్యఅతిధి కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, బరాఖత్ గూడెం ఎంపిటిసి గడ్డం చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓఎస్ఎస్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రణబోతు వీరారెడ్డి, రాంబాబు, శీన, కర్నాకర్ రెడ్డి, బోనాల శ్రీధర్, ఉపేందర్ గౌడ్, బ్రహ్మాచారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పోటీలు శనివారం నుండి ప్రారంభమయ్యి ఫిబ్రవరి 24న ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## వాయిలసింగారంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలోని 6వ వార్డు పరిధిలో రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ఉపాధి హామీ పథకం క్రింద రూ.15లక్షల నిధులను చేయడం జరిగింది. సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ఉత్తమ్ దంపతులు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవరగన నాయకులు బుర్రా పుల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ వేణు, పంచాయతీ కార్యదర్శి మౌలానా, మండల కార్యదర్శి గద్దె రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

అనంతగిరి, ప్రభాతవార్త :



శనివారం కేసీఆర్ 70వ సంవత్సరాల పుట్టినరోజు వేడుకలు చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్ది ధన్వంత్ రెడ్డి, ముఖ్య నాయకులు నల్లా భూపాల్ రెడ్డి, నాయకులు సైదులు, మాజీ సర్పంచులు గడ్డయ్య, వెంకన్న, రంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గురవయ్య, శ్రీరాం, సత్యనారాయణ రెడ్డి, వీరయ్య, బ్రహ్మం, నాగయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

నడిగూడెం, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో శ్రీకోదండ రామస్వామి కళ్యాణ మండప నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం సభ్యులు సూర్యప్రకాషరావు, వెంకటేశ్వర్లగుప్త తెలిపారు. సూర్యాపేటకు చెందిన కోలా ప్రదీప్, రమ్య దంపతులు రూ.50,016లు విరాళంగా అందజేశారని అన్నారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం, ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త :

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని శ్రీసాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ సులోచన అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఎగ్ డే వేడుకలలో పాల్గొని మాట్లాడారు. తినే ఆహారంలో గుడ్డును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కోడి గుడ్లులో కార్బోహైడ్రేట్స్ తో పాటు విటమిన్స్ తో ఉన్న కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. విద్యార్థులంతా మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డును తింటున్నట్లు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కోడి గుడ్డుతో విద్యార్థులు చేసిన పలు కృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బొడ్రాయి బజారులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమీషర్ రమాదేవి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎండలు పెరగడంతో పలు గ్రామాల నుండి వచ్చే బాటసారులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. స్వర్ణ భారతి ట్రస్టు చేస్తున్న వలుసేవా కార్యక్రమాలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్, వంగవీటి రామారావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఇరుకుల చెన్నకేశవరావు, పైడిమర్రి నారాయణరావు, వెంపటి మధుసూదన్‌రావు, జగిని ప్రసాద్, యాద సుధాకర్, బండారు శ్రీనివాసరావు, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన ప్రవేశం పట్ల హర్షం

మునగాల ప్రభాతవార్త:



అసెంబ్లీలో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కులాల జనాభా లెక్కించేందుకు ఇంటింటి సర్వే తీర్మానం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి బీసీ విద్యార్థి సంఘం తరఫున బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కులగణనతోనే సామాజిక న్యాయం జరుగుతుందని, అసమానతలు లేని సమాజకం కోసం కులగణనే ప్రధాన లక్ష్యం అన్నారు.

## దేవస్థాన నిర్మాణ పనులు



**నడిగూడెం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మండలంలోని రామాపురం ఊరచెరువు కట్టపై ఉన్న మర్రిచెట్టు మొదల్లో 300ల సంవత్సరాల క్రితం వెలసిన బాలగురప్ప తౌడమ్మ, శ్రీకృష్ణ గుడి నిర్మాణ పనులు రెండు నెలలుగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దాతల సహకారంతో గుడి నిర్మాణ పనులు చేపట్టారు. గత కొంతకాలంగా భక్తులు ఇబ్బందులు పడుతుండడంతో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయడంతో గుడి నిర్మాణ పనులు చేపట్టారు. భక్తులు నిత్యం గురప్ప ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులను తీర్చుకుంటున్నారు. కోరిన కోరికలు నెరవేరుతుండడంతో ఆలయ అభివృద్ధి భక్తులు సహకారం అందించారు. సాధ్యమైనంత తొందరలో నిర్మాణ పనులు పూర్తి గావిస్తామని ఆలయ కమిటీ సభ్యులు శ్రీను, వీరబాబు, గురుస్వామి, తెలిపారు.




## ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలపాలి

నడిగూడెం,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం బీజేపీ పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల ఉపాధ్యక్షురాలుగా శోభారాణి, పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణను ఎన్నిక చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు గురువయ్య, లక్ష్మీకాంత్, వీరన్న, ఉపేందర్, వీరబాబు, గణేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి వ్యాయామం అవసరం

నడిగూడెం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :



ది ఫైర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయామ పుల్ అప్స్ బార్స్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.సోమయ్య శనివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన దున్న భాగ్యమ్మ, వెంకయ్య దంపతుల జ్ఞాపకార్థం రూ.8,500 విరాళంగా ప్రకటించడంతో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ .. సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం అవసరం అన్నారు. విద్యార్థులు శారీరక ధృడత్వాన్ని పెంచు కునేందుకు, స్నేహభావాన్ని పెంపొందించుకునేందుకు వ్యాయామ పుల్అప్స్ బార్స్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆర్గనైజేషన్ సభ్యులు దున్న సతీష్, లతీఫ్, నాగరాజు, శోభారాణి, లెక్చరర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

**నడిగూడెం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.పృథ్వీ ఇన్స్‌పైర్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారు. పృథ్వీ తయారు చేసిన ఇన్స్‌పైర్ ప్రాజెక్టు లైఫ్ సేవింగ్ స్టిక్ అనే పరికరం రైతులకు రాత్రివేళల్లో పొలాల వద్ద పనిచేసే వారికి పాముకాటు భారిన పడకుండా ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర స్థాయికి



ఎంపిక చేసినట్లు జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు తెలిపారు. విద్యార్థి పృధ్వీని శనివారం పాఠశాల ప్రిన్సిపల్ షరీఫ్, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టిన రోజు కార్యక్రమాన్ని టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డిలు పెద్ద ఎత్తున విచ్చేసిన నాయకులు, కార్యకర్తల మధ్యన కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జెడ్పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కు ముక్తిని ప్రసాదించి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ చావు అంచుల్లో పోయి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన కెసిఆర్ గత పది సంవత్సరాలలో



తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా ఉంచారని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గ రూ. 1400కోట్లతో అభివృద్ధి పనులకు మంజూరు చేశారని గుర్తు చేశారు. వ్యవసాయంలో నిరంతర విద్యుత్తు, మిషన్ కాకతీయ రైతుబంధు, రైతుభీమా లాంటి పథకాలలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో రాష్ట్రం సశ్యశ్యామలంగా మారి వ్యవసాయంలో దేశంలోనే నెంబర్ స్థానానికి తెచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చీర వెంకట్ యాదవ్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి, బక్క పిచ్చయ్య, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కౌన్సిలర్‌లు మారగోని గణేష్, నట్టిపల్లి శ్రీనివాస్ నారబోయిన బిక్షం, బకరం వెంకన్న, కంచనపల్లి రవీందర్‌రావు, లోడంగి గోవర్ధన్, జమాల్‌ఖాద్రి, పిన్నపురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎల్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్లు కావుల శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు దేవ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా క్యాంపు కార్యాలయంలో ఘనంగా కెసిఆర్ పట్టిన రోజు వేడుకలు

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నల్లగొండ క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేసి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కేక్‌కట్ చేసి కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. కెసిఆర్ పాలించిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్



ఇరిగిపెద్దులు, కనగల్ జెడ్పిటిసి చిట్లం వెంకటేశం, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, డిఆర్ఎస్ సీనియర్ నేతలు యమ దయాకర్, ఐతగోని స్వామిగౌడ్, హరికృష్ణ, వెంకటేశ్వర్‌రావు, సామ్ము బాయి పాల్గొన్నారు.

## తెలంగాణను అగ్రగామిగా చేసిన కెసిఆర్

**కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్**

*కట్టంగూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. శనివారం బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని కట్టంగూర్‌లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనకు ఉద్యమించి, సాధించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో కెసిఆర్ పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మల్లారం మాజీ సర్పంచి దాసరి సంజయ్, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను, రాచకొండ యాదయ్యగౌడ్, చౌగోని జనార్ధన్, శ్రీపాద రామకృష్ణ, పోగుల నర్సింహ, జిల్లా యాదయ్య, కల్లెం నాగేశ్వరరావు, కడమంచి హుస్సేన్, అంతటి నగేష్, పాడిచేటి సైదులు, యర్కల శ్రీను, పోగుల సాయికుమార్, గోగు బాలసైదులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే వేముల నివాళి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ముడుపు శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. మరణవార్త తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి పార్టీ శ్రేణులతో కలిసి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట ప్యాక్స్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డినాయకులు అంతటి నర్సింహ్మా గౌడ్, కొంపల్లి వెంకట్‌రెడ్డి, చిరబోయిన శ్రీశైలం, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అంతటి రాజు, అంశల సత్యనారాయణ, దేశబోయిన లింగస్వామి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి స్వామి తదితరులు ఉన్నారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

**కట్టంగూర్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించి అందరిని అలరించారు. శనివారం మండలంలోని ప్రాథమిక పాఠశాల బొల్లేపల్లి, ప్రాథమిక పాఠశాల చెర్వుఅన్నారం యందు స్థానిక స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్‌గా పి.హని, తహశీల్దార్గఆ పి.భాను ప్రసాద్, ఎంపిడిడిఓగా బి.జయరాజు, హెచ్ఎంగా వై.దినేష్‌లతోపాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యా యులు అనంతుల వెంకటేశ్వర్లు, జి.కోటయ్య, సిహెచ్ సౌభాగ్య పాల్గొన్నారు.

**చెర్వుఅన్నారంలో...**స్థానిక ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్‌గా, డిఈఓగా, ఎంఈఓగా, ఎంపిడిఓగా, ఉపాధ్యాయులుగా చక్కగా వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పి.సైదులు, పి.ధనుంజయ్, వి.శేఖర్, జి.విజయ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

## దైవదర్శనానికి వెళ్ళివస్తూ తిరిగిరాని లోకాలకు

**రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి**

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దైవదర్శనానికి వెళ్ళివస్తూ ఓ మహిళా తిరిగిరాని లోకాలకు వెళ్ళింది. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్‌పి రోడ్డులో జరిగిన ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వన్‌టౌన్ సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కనగల్ మండలం బొమ్మేపల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మమ్మ (28) దంపతులు తమ కుమారుడు శివతో కలిసి శనివారం ఉదయం బైక్‌పై చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు వెళ్ళారు. స్వామివారి దర్శనం అనంతరం మధ్యాహ్నం ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో బైక్ నల్లగొండ పట్టణంలోని ఆర్‌పి రోడ్డులోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపానికి చేరుకోగానే వెనుకాలే వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న లక్ష్మమ్మ టిప్పర్ టైర్ల కింద పడగా భర్త కోటేష్ కుమారుడు శివలు మరోవైపు పడిపోయారు. ఈ ప్రమాదంలో టైర్ల కింద పడిన లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందగా భర్త కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలి సోదరుడు జానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## నేడు కట్టంగూర్‌లో ఉచిత వైద్యశిబిరం

*కట్టంగూర్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని జడ్పీ హైస్కూల్‌యందు ఐకాన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నల్లగొండ వారి ఆధ్వర్యంలో మెగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఐకాన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు వెల్లడించారు. ఈ శిబిరాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్యాంపునందు బిపి, షుగర్, ఈసిజి తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించబడునన్నారు.

## డిండిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

*డిండి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీచౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్ గౌడ్, గుర్రం రాములు, బల్ముల తిరుపతయ్య, పోలం ఈశ్వరయ్య, మూడవత్ రవి, రామస్వామి, పురుషోత్తం, గుర్రం సురేష్, ఎంఎ ఖలీమ్, పీర్ మహమూద్, సముద్రాల రమేష్, కృష్ణయ్య, బలుమూరు లక్ష్మయ్య, జంతుక రేణయ్య, గొడుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం

*కేతేపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*

మూసీ ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం 645 అడుగులు (4.46 టిఎంసీలు) కాగా, ప్రస్తుతం 634.15 అడుగులు (2.04 టిఎంసీలు) నీటి నిల్వ ఉంది మూసీ ప్రాజెక్టు కుడి కాలువకు నీటి విడుదలను శనివారం ఉదయం నిలిపివేసి, ఎడమ కాలువకు 18.05 క్యూసెక్కులు, సూర్యాపేటకు తాగునీటి కోసం 1.15 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నట్లు మూసీ ప్రాజెక్టు అధికారి ఉదయ్ కుమార్ శనివారం తెలిపారు.

# రామకృష్ణారెడ్డికి మృతికి ఘన నివాళి

## స్వగ్రామమైన నేరడలో అంత్యక్రియలు

## హాజరైన పలువురు నాయకులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ప్రగతిశీల మహిళా సంఘం (సీఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ వి. సంధ్య జీవిత భాగస్వామి, కవి, నవ్య ప్రింటింగ్ ప్రెస్ యజమాని రామకృష్ణారెడ్డి (62) శుక్రవారం అనారోగ్యంతో హైద్రాబాదులో మృతి చెందాడు. మృతదేహానికి స్వగ్రామమైన చిట్యాల మండలం నేరడ గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రానికి తీసుకువచ్చారు. మరణవార్త తెలుసుకొని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణారెడ్డి భార్య సంధ్యను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటి సభ్యుడు బండి రమేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, చెరుకు లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుబ్బాక నర్సింహ్మారెడ్డి, పిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సుభద్ర, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఏపి రాష్ట్ర నాయకురాలు పద్మ, సిపిఎం న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, గోవర్ధన్, చిట్టిపాక వెంకటేశ్వర్లు, అనురాధ, అమర్, మధు, సాగర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని తన ప్రజా ఉద్యమ పోరాటాలను స్మరించుకున్నారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో



సంప్రదాయం ప్రకారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు జయరాజ్, అంబటి నాగయ్య, పందుల సైదులు, కన్నెగంటి రవి, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, వడ్డేపల్లి ఎల్లయ్య, క్షత్రయ్య, అంజయ్య, బిక్షం, యూసుఫ్, శీలం స్వామి, గోవర్ధన్, పద్మ, కొండవీటి మధు, పోటురంగారావు, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, నున్న అప్పారావు, ఝాన్సీ, ధర్మార్జున్, పల్సగిరి తదితరులు ఉన్నారు. ζ

# కాంగ్రెస్ హయాంలో ఉపాధ్యాయులకు మేలు

## ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

*కట్టంగూర్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త*

కా ంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు మేలు చేకూరనుందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు.శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పిఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాయుల నియామకాలకు, పాఠశాలల బలోపేతానికి నిర్ధిష్టమైన ప్రణాళికలతో సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు తెలంగాణ వారు ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యతోపాటు మండలానికి నూతనంగా విచ్చేసిన మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌లతోపాటు మండల విద్యాధికారి మేక



నాగయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు కొండ శంకర్‌గౌడ్, సముద్రాల నారాయణ, మండల గౌరవాధ్యక్షులు గుండగోని వీరుగౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కందుల లాజరస్, అశోక్, అనంతుల వెంకటేశ్వర్లు, అబ్బగోని రాజేందర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నూనెముంతల వెంకటేశం, మండల కార్యదర్శి వేములకొండ వెంకటేశ్వర్లు, అబ్బగోని సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం



*రామన్నపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*

రామన్నపేట మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌ల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా అధికారులుగా వివిధ పాత్రలు పోషించి తమ ప్రతిభాపాటవాలు, బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులుగా మణిచరణ్, ప్రణయ్, గణేష్, శివారెడ్డి, లిఖిత, మత్స్యగిరి, కిరణ్, అభినవ్, అధికారులుగా హంసిక, ఐశ్వర్య, మత్స్యగిరి పరుశరాం, క్రిష్ణవేణితో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆపాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, జె.మణి అభినందించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళీ, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్, సైన్స్ చాలెంజ్ టెస్ట్‌లో వీఎస్అర్ విద్యార్థుల ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:** మై చాయిస్ ఇండియా అర్గనైజర్ అధ్వర్యంలో 2023 నవంబర్ 16న నిర్వహించిన అల్ ఇండియా మ్యాథ్స్,సైన్స్ చాలెంజ్ టెస్ట్‌లో హాలియాలోని వీఎస్అర్ స్కూల్‌కు చెందిన విద్యార్థ్థలు ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించారు. సింధు 15వ ర్యాంకు, ప్రణీత్‌రెడ్డి 18వ ర్యాంకు, నవ్యశ్రీ 20వ ర్యాంకు, అఫ్‌షా,, రాజేష్ మనోజ్, హేమంత్, భగత్, అన్విత, గణేష్‌రెడ్డి, మహేష్, మల్లేష్, శిరీష, మానస, దిప్తీ, మణిచరిత, లోహిత్‌రెడ్డి, సోహెల్, శివప్రియ, ప్రణవి, సింధు, సాత్విక్‌లు ర్యాంకులు సాధించి సెకండ్ లెవల్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య, ఉపాధ్యాయులు కురిమేటి సునీల్‌కుమార్, సాయిరాంరెడ్డి, జానయ్య, సాయికుమార్, నాగయ్య, జ్యోతి, అశ్వినిలు అభినందించారు.



# శివాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:** హాలియా మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమంలో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, పిట్టల శంకర్, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, పాతనబోయిన సురేష్, గజజల నాగార్జునరెడ్డి, సతీష్, శ్యాంసుందర్‌రెడ్డి, చామల రామకృష్ణారెడ్డి, బ్రహ్మం, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, ఇస్రం లింగస్వామి, మల్లీఖార్జున్‌చారి, సక్కునాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభాతవార్త ప్రత్యేక కథనంపై స్పందన

## ..రోడ్డుపై మట్టిని తొలగించిన అధికారులు

*మునుగోడు,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని షాదిఖానా భవనం పక్కన చౌటుప్పల్ రోడ్డు వెంబడి మిషన్ భగీరథ పైపు మరమ్మత్తుల నిమిత్తమై తీసిన మట్టిని ఆర్ అండ్‌బి రోడ్డుపై నిర్లక్ష్యంగా సగ భాగంలో పోయడంతో వాహనదారులకు ప్రాణాపాయంగా మారిందని , "ఆదమరిచావా అంతే సంగతి" అని శుక్రవారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం ప్రచురిత మైనది. దీంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు శనివారం రోడ్డుపై మట్టిటని తొలగించడంతోపాటు పైపుల మరమ్మత్తులు చేపట్టడంతో స్థానికులు, వాహనదారులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

*మునుగోడు,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు బాణాసంచా కాలిచ సంబరాల మద్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కమిటి ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్‌కుమార్ మాట్లాడుతూ కెసిఆర్‌తోనే తెలంగాణ ప్రజల కల సాగారం అయ్యిందన్నారు. కెసిఆర్ ఉధ్యమ ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి సురేష్, ఏరుకొండ శ్రీనివాస్, ఈద శరత్‌బాబు, జీడిమడ్ల జలంధర్, వనం సురేష్, లోకేష్, సింగం సైదులు, కరుణాకర్,నరసింహ, పరమేష్, కట్కూరి శంకర్, ప్రణయ్, లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుదర్శన హోమం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయంభువు శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానములో రోహిణీ నక్షత్రమును పురస్కరించుకుని ఆదివారము ఆలయంలో సుదర్శన హోమం తదుపరి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అనంతరం హైద్రాబాదుకు చెందిన శివ శ్రీ శ్రీనివాస్ చే కచేరీ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమాలలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించాలని కోరారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పెన్‌పహాడ్,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద వైనతేయ వ్యాపార సముదాయం వద్ద జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యేగేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం మాజి సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ ఫథకాలు అమలు చేశారని,గత పదేళ్ల కాలంలో కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నేతాల జానకి రాంరెడ్డి, నాయకులు మామిడి అంజయన, బిట్టు నాగేశ్వర్‌రావు, షేక్ షరీఫొద్దిన్, బండి రామకృష్ణారెడ్డి, షేక్ ముస్తాన్,మీసాల దేవయ్య, కొండ జానకిరాములు, దాసరి శ్రీనివాస్, చెన్ను సుదర్శన్‌రెడ్డి, పొంతటి మల్లారెడ్డి, రాయలి శ్రీనివాస్, మీసాల లచ్చయ్య, కట్ల నాగార్జున ,నారాయణరెడ్డి, జగన్,బంటు కృష్ణ,జానయ్య, లింగయ్య, సైదులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని లింగాల గ్రామంలో మాజి సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు రణపంగ నరసయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,అలాంటి మహానుభావుడు మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నల్లపు శ్రీనివాస్, రణపంగ సైదులు, గుండు మణిదీప్,పాల్వాయి ప్రభాకర్, మామిడి అరవింద్, కొన్నె అరవిందు, కొన్నె నాగయ్య, మామిడి రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:** హాలియా మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవోగా రమ్య, ఎమ్ఈవోగా మరియమ్మ, ప్రధానోపాధ్యాయులుగా హేమ, ఉపాధ్యాయులుగా వరుణ్‌కుమార్, ప్రసన్నసాయి, శంకరాచారి, పవనిక, కిర్తీన, మల్లేశ్వరీ, లహరి, మౌనిక, షహెనూర్, రాజేష్, దుర్గాప్రసాద్, జగదీష్, సిరిచందన, సునీత, అంజలి, పీఈటీగా లోకేశ్వర్, అర్జున్‌లు వ్యవహారించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బూరుగు రాంమూర్తి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, గ్రేస్ రెమోల, దివ్యలక్ష్మి, విజయపాల్‌రెడ్డి, గోవింద్, లక్ష్మి, దివ్యశ్రీ, తేజశ్రీ, అఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

**చల్మారెడ్డిగూడెం పాఠశాలలో:** అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్‌గా మనీష్, డీఈవోగా జాహ్నవి, అర్‌డీవోగా అరవింద్, ఎంఈవోగా రేఖ, పూజిత, హెచ్‌ఎంగా అశ్విత, తహసీల్దార్‌గా కాట్నం మనీషాలు వ్యవహారించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, జేరిపోతుల లక్ష్మి, కుంచం హరివర్ధన్, జానపాటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

**బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన చింతల యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు పాల భాస్కర్ సొంత నిధులతో సమూర్చిన నిత్యవసర సరుకులను శనివారం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చింతల రాజశేఖర్, అన్నోజిగూడ కౌన్సిలర్ బూరుగుపల్లి సద్గుణ, మాదారం బాలయ్య, మంద యాదగిరి, చింతకింది ముత్యాలు, మంద ఎల్లయ్య, టంగుటూరి రాజేందర్, సుధాకర్, రవి, సతీష్ తదితరులున్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



కెతెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదిన వేడుకలను శనివారం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, ఎండి.అక్బర్, వివిధ గ్రామాల నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో జీర్ణోధ్ధరణ మహోత్సవాలు

**బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో జీర్ణోధరణ కార్యర్కమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో మంగళగిరి యాదగిరి స్వామి, శ్రీమాన్ ముడుంబై వెంకట రమణాచార్య ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. నిన్నటి రోజున పల్లకిపై స్వామి వారి ఊరేగింపు, విశ్వక్సేన ఆరాధన పుణ్యహావాచనం, పుట్ట బంగారం రక్షాబంధనం తదితర కార్య క్రమాలను నిర్వహించారు. శనివారం ఉదయం జలాదివాసం, మూల మంత్ర హోమం, సుదర్శన యాగం, పంచగవ్యాధివాసం, ధ్యానాది వాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నార్కట్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, మాజి గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నిజమైన నాయకులకు ఓటమి ఎప్పటికీ ఉండదని వారు పేర్కొన్నారు.నిజం నిలకడ మీద తెలుస్తుందని , ప్రజలు గమనిస్తారని అన్నారు.పదవులకు , అధికారానికి అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ నడుస్తుందని వారు అనారు.

## తుమ్మడం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**నిడమనూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** నిడమనూరు మండలం తుమ్మడం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాఉలుగా మారి వివిధ హోదాలు కొనసాగారు. విద్యార్థులు కలెక్టర్‌గా, తహసీల్దార్‌గా, విద్యాధికారిగా, పోలీస్‌లుగా మారి అన్ని రంగాల్లో రాణించారు. వీరిలో హెచ్‌ఎంగా అఖిలేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాఉలు పి. సుబ్బారావు, ఉపాధ్యాయులు జె. ఉమారాణి, పిచ్చయ్య, వెంకన్న, మాధవి తదితరులు ఉన్నారు.

## కోమటిరెడ్డిని కలిసిన నాయకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త;**
చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని నార్కట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.మండలంలోని పలు సమస్యలపై దృషి సారించి పరిష్కారానికి కృషి చేయాలని వరాఉ కోరారు.ఆయనను కలిసిన వారిలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లెంల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

**–ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్**

**రాజాపేట ప్రభాతవార్త:**



సుమారుగా 100 సంవత్సరాలు నుంచి బీసీల పట్ల చిన్న చూపు చూస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం బీసీ సంక్షేమ కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం అభినందనీయమని రాజాపేట మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బొంత సుధాకర్ అన్నారు. శనివారం ఆయన రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే బీసీ సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేస్తూ, బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీ కుల గణన చేయాలని తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీ కుల గణన చేయాలని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలిపినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మునగాల మండల మోటార్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

**మునగాల ప్రభాతవార్త:**
శనివారం మునగాల మండల కేంద్రంలోని, చుట్టుపక్కల గ్రామాల ట్రాక్టర్ మెకానిక్స్, వెల్డింగ్, టర్నింగ్ గ్యాస్ వెల్డింగ్, గాలి మిషన్స్, బైక్ మెకానిక్స్, బ్యాటరీ ఎలక్ట్రిషన్, ట్రాక్టర్ రిపేరు గురించి వివిధ రకాల వర్కర్స్ అందరూ కలిసి కొత్తగా యూనియన్ ఏరాపటు చేసుకున్నారు. ఈ యూనియన్‌కి అధ్యక్షులుగా కాశీ నాగార్జున చారి, ప్రధాన కార్యదర్శిగా గుంజ వెంకన్న, కోశాధికారిగా మండవ కృష్ణ, సహాయ కార్యదర్శిగా వల్లోజు ఉపేందర్, ఉపాధ్యక్షులుగా బరాకత గూడెం వెంకటరత్నం నియమించడం జరిగింది.

## బొడ్రాయి వార్షికోత్సవం

**నూతనకల్,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బొడ్రాయి పండగ నాభిశిల తృతీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ప్రారంభించినట్లు ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జల బిందెలతో కార్యక్రమం ప్రారంభంకాగా ఆడపడుచులు కోలాటాలతో, ఉయ్యాలలు ఊగుతూ జల బిందెలతో వెళ్లి స్వామివారికి జలాభిషేకం చేశారు.అమ్మవార్లకు బోనాలు, బలిహారణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

నల్లగొండ



వార్త

# మోటకొండూర్ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా



**మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాల ఏర్పాటు చేస్తా**

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**మోటకొండూర్ ప్రభాతవార్త:** మోటకొండూర్ మండలం ఆదర్శ మండలంగా అగ్ర గ్రామిగా అభివృద్ధి చేస్తానని మోటకొండూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించి, ఈ సంవత్సరంలోనే భవనాలు మంజూరు చేయించి నిర్మాణం చేయిస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన శివారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మండలంను ఏర్పాటు చేసి వసతులు కల్పించలేదని, మోటకొండూరు మండలంపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, అవసరమైతే ఇంకో మండలంను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తా కాని మోటకొండూరు మండలంను తీసేసె ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలలోనే రూ. 2కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. మండల, గ్రామ శాఖల సమన్వయంతో పనిచేసి కార్యకర్తలను కాపాడుకోవాలని అన్నారు. డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ముందుగా మోటకొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్యకర్తలు, నాయకులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మహిళలు బోనాలు, కోలాటలతో డప్పు చప్పుల్లతో ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మదార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మని సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి రఘునాథరాజు, మాజీ జడ్పీటీసీ కోంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు గంగపురం మల్లేష్, బీర్ల శంకర్, మోటకొండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంటట్ వంగపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి గంధమల్ల జహంగీర్, కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు బోయిని ఝున్సీ, ఎంపీటీసీ నెమ్మాని స్వప్న సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన మాజి సర్పంచ్



**నూతనకల్, 17ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజి సర్పంచ్ గోరుగంటి ఉషా రామకిషన్‌రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన మండల నాయకులు

**నూతనకల్, 17ఫిబ్రవరి, ప్రభాతవార్త:**



మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జూకూరు సైదులును మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి , శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కండెం కృష్ణారెడ్డి, యువజన నాయకులు జటంగి గణేష్ యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, కేశవాచారి, బత్తిని వెంకటేష్, రాజలింగం, గఫేష్ , పోలీస్ సిబ్బంది మల్లయ్య, అమృత్, విజయ్, తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు కావాలి

**నిర్లక్ష్యం వహిస్తే ఫీల్డ్‌అసిసెంట్లుపై చర్యలు తప్పవు**

**ఎంపీడివో ఎల్.చంద్రమౌళి**



**పెద్దఅడిశర్లపల్లి, పిబ్రవరి17, ప్రభాతవార్త:** తెలంగాణ హరితహారం కోసం మొకక్కలను సిద్ధం చేసుకోవాలని నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడివో ఎల్.చంద్రమౌళి అన్నారు. శనివారం నాడు మండలంలోని ఎర్రకుంటతండా, మల్లాపురం గ్రామపంచాయతీలోని నర్సరీలోని మొక్కలు విత్తనోత్పత్తి మంచిగా ఉండడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న మొక్కల వివరాలను, రికార్డులను పంచాయతీ కార్యదర్శిని, ఫీల్డ్‌అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకోని పరిశీలించారు, మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలోని ప్రతివారం నిర్వహించే ఉపాధిహామి సమావేశాన్నికి హాజరైయ్యారు, అనంతరం ఉపాధీహామి సిబ్బంది ఎంపిడివోను ఘనంగా శాలువాతో సన్మానించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 31 గ్రామపంచాయతీలోని నర్సరీలలో మొక్కల విత్తనోత్పత్తి 100 శాతం వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్‌అసిసెంట్లు తగ్గ చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి నేపధ్యంలో మొక్కలు చనిపోకుండా నిరంతరం నీరు అందించాలని, గ్రీన్ మ్యాట్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, జాబ్ కార్డు కల్గిన ప్రతి కుటుంబాన్నికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని, మండలంలో ఉపాధీ హామి కూలీల సంఖ్యను ప్రతి గ్రామంలో 100 మందికి పెంచాలని ఆయన సూచించారు, నర్సరీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబందించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్, ఈసీ నాగేంద్రచారి, టిఏలు దశరథరెడ్డి, గిరిబాబు, అలివేలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యాలను మధ్యలో వదిలివేయకుండా గమ్యం చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



**మోత్కూర్ ప్రభాతవార్త:** లక్ష్యాలను మధ్యలో వదిలివేయకుండా గమ్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే విద్యార్థులకు సూచించారు. శనివారం మోత్కూర్ వై.జే.గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నిర్ణయించుకున్న పనులను, లక్ష్యాలను మధ్యలో వదిలివేయవద్దని, చిన్న చిన్న సమస్యలను అతిగా ఊహించుకోవద్దని, మీరు పైకి రావాలంటే మీలోని నెగెటివ్ ఆలోచనలు పక్కకు పెట్టి పాజిటివ్ ఎనర్జీ బయటపెట్టాలని, అప్పుడే సక్సెస్ అవుతారని, చదువు మీదనే శ్రద్ధ ఉండాలని, రివిజన్‌పై దృష్టి పెట్టాలని, హార్డ్ వర్క్ కోసం ప్రయత్నించాలని అన్నారు. పరీక్షలు వస్తున్నందున బాగా చదివి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని అన్నారు. ఇంపాక్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు కార్యక్రమంలో విద్యార్థులు లక్ష్యసాధనలో సాధించవలసిన విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.







# అణువణువు శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు



మొదటి పేజీ తరువాయి

స్వామి వారి కళ్యాణ ఉత్సవాన్ని చూడడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు తరలివచ్చివేడుకలలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. కళ్యాణ ఘట్టానికి ముందు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు శైవాగామన శాస్త్రాల ప్రకారం నిర్వహించారు. నంది వాహనం పై ఊరేగింపు సేవతో స్వామి అమ్మవార్లు మండపానికి చేరుకున్నారు, వధూవరుల అలంకారాలలో పార్వతీ పరమేశ్వరులు కనులవిందుగా భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణ ఉత్సవసమయంలోని ప్రతి ఘట్టాన్ని కూడా అర్చకులు కూలంకశంగా వివరించి రమణీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తజనుల





హరనామస్మరణతో ఆలయ ప్రారంగణమంతా మార్మోగిపోయింది. ఒక వైపు వేదమంత్రాలతో కళ్యాణ ఘట్టాలను వివరిస్తుండగా మరనో వైపు శివసత్తుల , భక్తుల శినామస్మరణలు భజనలతో గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో మానసిక ప్రశాంతతను కలిగించేవిధంగా మారింది. వధూవరులుగా దరశనమిస్తున్న స్వామి అమ్మవార్లను దర్శించడానికి చలినికూడా లెక్క చేయకుండా పిల్లా పాప, చిన్నా పెద్ద అందరూ క్యూలైన్లలో బారులు తీరారు. రాష్ట్ర రోడ్డు మరియు భవనాల , సినిమాటోగ్రఫి శాఖామాత్యులు ఆదిదంపతులకు ప్రభుత్వం నుండి పట్టువస్త్రాలు మరియు ముత్యాల తలంబ్రాలను స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులతో కలిసి సమర్పించారు. కళ్యాణ ఉత్సవం అనంతరం లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు తలంబ్రాలు , ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వారు సమర్పించిన ఒడిబియ్యం గట్టు పై రాశులుగా కనిపించాయి. ఉత్సవాన్ని తిలకించేందుకు చలిని కూడా లెక్కచేయకుండా అనేకమంది భక్తులు శుక్రవారం రాత్రి కల్లా గట్టు చేరుకుని మంచును కూడా లెక్కచేయకుండా శివున్ని తలచుకుంటూ కళ్యాణ ఘట్టం కోసం ఎదురుచూశారు. ఉత్సవ పర్యంతం భక్తి పారవశ్యంతో భక్తులు పులకించి తరించారు. ఉత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసి కళ్యాణ ఉత్సవాలను శాంతియుంగా నిర్వహించారు. అదే విధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అధికార యంత్రాంగం, ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమాలలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేందర్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ రవి, డీఎస్పీ శివరాం రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. నల్లగొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాలనుండి అశేషంగా తరలి వచ్చిన భక్తులు ,ఆలయ సిబ్బంది తిరుపతిరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,















శంకర్, వంశీ, వివిధ శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, డిప్యుటేషన్ పై వచ్చిన సిబ్బంది మరియు అశేష భక్తజనులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను తిలకించాలి

### ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తా - కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ప్రజలు పాడిపంటలతో , సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాకల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. రామలింగేశ్వరుని కళ్యాణోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయిన ఆయన స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తామని అన్నారు. మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామని, అదే రోజు ముఖ్యమంత్రిచే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చెర్వుగట్టుకు రొండో ఘాట్ రోడ్డు, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లెంల , ఎస్ఎల్‌బిసి, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ప్రజాప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామని అన్నారు. కళ్యాణోత్సవాన్ని వీక్షించడానికి, అదే విధంగా రాబోయే రోజుల్లో బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి వచ్చే భక్తుల సౌకర్యార్ధం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు మొక్కులు తీర్చుకోడానికి వచ్చే వారిపై ఎక్కువగా ఆంక్షలు పెట్టరాదని అన్నారు. అదే విధంగా కళ్యాణోత్సవాన్ని గట్టు మీద ఉన్న ప్రతీ ఒక్క భక్తుడు తిలకించేందుకు వీలుగా ఎల్ఈడిలను ఏర్పాటు చేశామని , వాహనదారులు అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రాంతాలలో తమ వాహనాలను నిలిపి దైవ దర్శనానికి వచ్చి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, స్థానిక నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, భరత్, నరేందర్ రెడ్డి, తదితరల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి: డిఎంహెచ్ఓ కొండల్‌రావు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



మార్చి 3న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని డిఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు అన్నారు. పల్స్ పోలియో విజయవంతం కోరుతూ శనివారం మిర్యాలగూడ పట్టణంలో సమీక్ష సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 670 ప్రైవేట్ అసుపత్రులకి వచ్చే రోగల వివరాలను అన్‌లైన్‌చేయాలన్నారు. ప్రైవేట్ అసుపత్రిలో వచ్చే గర్భిణీలు, టీకా వివరాలు, డెంగ్యూ, టీబి, తదితర వ్యాధుల చికిత్స కోసం వచ్చే వారి వివరాలను తప్పని సరిగా జిల్లా వైద్య అరోగ్యశాఖ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. మార్చి 3న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. మిర్యాలగూడలోని ఒక ప్రైవేట్ అసుపత్రిలో జరిగిన సంఘటనపై విచారణ చేశామని, నివేదిక ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అయన వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేస రవిలున్నారు.



# కెసిఆర్ జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదిన వేడుకలను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని వైదేహిటౌన్‌షిప్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సిఎం చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్‌కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, పునాటి లక్ష్మినారాయణ, చౌగాని బిక్షంగౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, చిట్టిబాబునాయక్, సాధినేని శ్రీనివాస్‌రావు, కరీం, కౌన్సిలర్ ఇలియాజ్, పద్మ, కోదాటి రమా, మాజీ ఎంపిపి జానయ్య, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థ జన్మదిన వేడుకలు...

బిఆర్ఎస్ యువనేత, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో రోగుల సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సభ్యులు, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎర్రమళ్ల దినేషన్, ఫౌండేషన్ సభ్యులు పునాటి లక్ష్మినారాయణ, చీదెళ్ల శ్రీనివాస్(అయిల్‌శ్రీను), రాము, కోటేశ్వర్‌రావు, సాధినేని శ్రీనివాస్‌రావు, గంగాధర్, నాగార్జు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, బచ్చు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన..మిర్యాలగూడ వాసి అజయ్‌చంద్ర

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వాసి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించాడు. బుధ, గురువారాల్లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నియామక పత్రాల్లో పోలీస్, గురుకుల, లైబ్రేరియన్ మూడు ఉద్యోగాలకు అర్హుడైనట్లు నియామకపత్రాలు జారీ చేశారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రావిరాల అంజయ్య-జయమ్మల పెద్ద కుమారుడు రావిరాల అజయ్‌చంద్ర ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అజయ్‌చంద్ర బుధవారం హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలీస్‌శాఖలో ఐటికమ్యూనికేషన్ విభాగంలో నియామకపత్రం అందుకోగా, గురువారం గురుకుల పాఠశాల లైబ్రేరియన్, డిగ్రీకళాశాల లైబ్రేరియన్‌గా నియామకపత్రాలు అందుకున్నారు. నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నుండి కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్ చదివి ఓయూలో మాస్టర్ అఫ్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేశారు. ఎన్టీఏ నిర్వహించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నేషనల్ ఎలిజిబిలిటిటెస్ట్‌లో పలుమార్లు ఉత్తీర్ణత సాధించిన అజయ్‌ని

# సిఐకి అభినందనలు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ టూటౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన పిన్నేని నాగార్జునని శనివారం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. పట్టణ పరిధిలో ఉన్న పలు సమస్యలను సిఐ దృష్టికి తీసుకెళ్లగా, ప్రజలు నాయకుల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు దైద రవి, మండల కాంగ్రెస్ నాయకులు కొండా జోష్‌గౌడ్, నూకపంగ మోహన్, నాగుల్‌మీరా, దేశబోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం

## -30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం పట్టివేత

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలోని శనివారం తెల్లవారుజామున అంధ్రాకు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా వాహనం కనిపించడంతో వాహనాన్ని నిలిపివేయాలంటూ కోరినప్పటికీ డ్రైవర్ వాహనాన్ని అదే స్పీడ్‌తో పారిపోయేందుకు ప్రయత్నించగా వెంటాడిన పోలీసులు వాడపల్లి శివారు ప్రాంతంలో వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, కదులుతున్న వాహనం నుండి డ్రైవర్ కిందకు దూకి పారిపోయాడు. తమ పైకి దూసుకు వస్తున్న వాహనాన్ని తప్పించుకునేందుకు పోలీసులు పక్కకు జరగగా సమీపంలోని చెట్టును ఢీకొని వాహనం నిలిచిపోయిందని సమాచారం. ఈ వాహనం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన బొలెరో వాహనంగా తెలిసింది. అందులోని 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని, వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# విద్యుత్ నియంత్రికల చోరీ

*త్రిపురారం,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండలంలోని రాజేంద్రనగర్‌లో 25హెచ్‌పి సామర్థ్యంగల రెండు విద్యుత్ నియంత్రికలు చోరీకి గురయ్యాయి. శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ ,వ్యవసాయ అవసరాల కొరకు ఏర్పాటు చేసిన మూడు విద్యుత్ నియంత్రికల్లో రెం డిటిని తొలగించి అందులోని కాపర్ ,ఆయిల్,తదితర సా మాగ్రిని చోరీ చేసినట్లు తెలిపారు.



# విశ్వ కర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

చేతి పని వృత్తివారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ , ఆర్థిక సాయం అందిస్తున్న ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ ఎండిడివో వాసంశెట్టి సత్యప్రభ అన్నారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిద రకాల చేతి వృత్తులు చేసే వారితో



పథకం అమలు, విధి విధానాలు, అందులో లబ్దిదారుల పాత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చేనేత ,స్వర్ణకారుల తదితర చేతి వృత్తులవారు సమీపంలోని మీ సేవా కేంద్రాల వద్ద ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరికి జిల్లా కేంద్రంలో ఉచిత భోజన వసతి సదుపాయాలతో వారం రోజుల శిక్షణానంతరం ధృవ పత్రాలను అందజేస్తారని తెలిపారు. 5శాతం వడ్డీతో 18 నెలల కాలపరిమితితో తిరిగి చెల్లింపు ప్రాతిపదికన బ్యాంకులు లక్ష రూపాయల రుణాన్ని అందిస్తాయని, వాటిని తిరిగి సకాలంలో చెల్లిస్తే రుణ పరిమితిని పెంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, వృత్తిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నూతన డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌రాజు శనివారం వాడపల్లి పోలీస్‌స్టేషన్‌ను, సరిహద్దు చెక్‌పోస్ట్‌లను పరిశీలించారు. అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ఎలాంటి అక్రమ దందాలు ముఖ్యంగా పిడిఎస్ బియ్యం, గంజాయి, మద్యం రవాణా జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని అదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో సిసి కెమెరాలు పునరుద్దరించాలని, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. అయన వెంట రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ ఇరుగు రవికుమార్, సిబ్బంది ఉన్నారు.



సూర్యాపేట వార్త

# ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

మోతె,17ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

18 సంవత్సరాలు నిండి ఉన్న ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని మేనేజర్ రూప అన్నారు. శనివారం మండలంలోని మామిళ్ల గూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రూప ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాత వారిచే మ్యాజిక్ , పాటల రూపంలో ప్రభుత్వ పథకాలు , బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించారు అనంతరం ఆమె ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంనరతి సురక్ష భీమా, పిఎం జీవన జ్యోతి బీమా తదితర పథకాలపై అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని , నగదురహిత లావాదేవీలు వినియోగించాలని ,ఖాతాదారులు తమ ఖాతాలలో డబ్బులను వేయడం,తీయడం చేయాలని అన్నారు.అదేవిదంగా ప్రతి ఒక్కరూ వారి బ్యాంకు ఖాతాల గురించిన వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ క్యాషియర్ చక్రధర్, సిబ్బంది సైదులు, ఖాతాదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

పెన్‌పహాడ్,17ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద వైనతేయ వ్యాపార సముదాయం వద్ద జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యేగేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం మాజీ సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని,గత పదేళ్ల కాలంలో కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నేతాల జానకి రాంరెడ్డి, నాయకులు మామిడి అంజయన, బిట్టు నాగేశ్వర్‌రావు, షేక్ షరీఫొద్దీన్, బండి రామకృష్ణారెడ్డి, షేక్ ముస్తాన్,మీసాల దేవయ్య, కొండ జానకిరాములు, దాసరి శ్రీనివాస్, చెన్ను సుదర్శన్‌రెడ్డి, పొంతటి మల్లారెడ్డి, రాయలి శ్రీనివాస్, మీసాల లచ్చయ్య, కట్ల నాగార్జున ,నారాయణరెడ్డి, జగన్,బంటు కృష్ణ,జానయనయ, లింగయ్య, సైదులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు రణపంగ నరసయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,అలాంటి మహానుభావుడు మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నల్లపు శ్రీనివాస్, రణపంగ సైదులు, గుండు మణిదీప్,పొల్యాయి ప్రభాకర్, మామిడి అరవింద్, కొన్నె అరవిందు, కొన్నె నాగయ్య, మామిడి రామన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐని సన్మానించిన మాజీ సర్పంచ్

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ తక్యుద్దీన్‌ని కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంకన్ మల్లేష్, నాయకులు తూటి లచ్చయ్య, కొన్నే కరుణాకర్, లింగాల సత్యం, తూటి వెంకటేశం, తూటి సంజీవ, పల్లపు యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై మంచి ప్రదర్శనను కనబరిచారు. ఉత్తమ ఉపాధ్యాయులకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనె జహంగీర్ సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కచ్చి గల్లా మల్లేశం, ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహారావు, సరిత, లావణ్య, వినోద, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు తాము నిర్వహించిన పాత్రల్లో అనుభవాలను, బాధ్యతలను, సమస్యలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం.1 సినిమా టైటిల్ విడుదల

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

అవని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం.1 సినిమా టైటిల్‌ను శనివారం విడుదల చేశారు. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను ప్రముఖ సినీ దర్శకులు నీలకంఠ రిలీజ్ చేశారు. ఈ సినిమా పేరు ఆవిష్కర్తగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు ఈ సినిమా ప్రేక్షక ఆదరాభిమానాలు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈ సినిమా డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ బోగ, నిర్మాత రుద్ర నవీన, కెమెరా మ్యాన్ ఉపేంద్ర సూరపల్లి, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ కురకుల, మేకప్ మ్యాన్ చందు, వీఎఫ్ఎక్స్ శ్రీరామ్, ఈ సినిమా నటీనటులు కార్తీక్, కుషీ, ప్రణీత, శ్రీనివాస్, శ్రీహరి, నందు, శివ, రామ్, సాయి, రామకృష్ణ, భాను ప్రకాష్, మోహిత్ పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆ లయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

మోతె,17ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కెజిబివి ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కష్టపడి చదివి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలిని ప్రిన్సిపాల్ తెలిపారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్టిలు సంధ్య దేవి, రజని, దేఇవి,ఎల్లమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి సబ్ సెంటర్ శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

మోటకొండూరు (ప్రభాతవార్త):



మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కొరకు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం శంకుస్థాపన శిల ఫలకను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విజయ్, మోసెస్, ఆరోగ్య సిబనంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మోటకొండూర్ (ప్రభాతవార్త):

బీఆర్ఎస్ పార్టీ అధినేత, చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు జడ్పీటిసి పల్లా వెంకటరెడ్డి, ఎంపీపీ ఇందిరా సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శిరబోయిన నర్సింగ్ యాదవ్, ఐలయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి, అనంతుల జంగారెడ్డి, యాదయ్య, ఉప్పలయ్య, నాగులు, బాల్ద లింగం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీ విజయసంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
ఆత్మకూరు(ఎం) మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీన 17 లోక్ సభ నియోజకవర్గాలలో ప్రారంభమయ్యే తెలంగాణ బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ యాత్ర 20వ తేదీన భువనగిరిలో ప్రారంభం. 21వ తేదీన మధ్యాహ్నం ఆత్మకూరు(ఎం) మండలానికి చేరుకుంటుందని అన్నారు. కావున ఈ మండల యాత్రను పెద్ద ఎతుత్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బండారి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నాతి విక్షపతి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడు



మద్దెల బాల నర్సయ్య, బబ్బురి శివలింగం, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఘనంగా పున ప్రతిష్టాపనోత్సవాలు

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరులోని శివాలయంలో శ్రీరామలింగేశ్వర, రామలింగేశ్వర, ఆంజనేయస్వామి వారి పున ప్రతిష్టాపనోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో మొదటి రోజున గణపతి పూజ, పుణ్యావచనం, దీక్షాధారణ అఖండ దీప స్థాపన ప్రదోష కాల పూజ కార్యక్రమాలు జరిగాయి. ఇది సోమవారాల్లో జరుగనున్న కార్యక్రమాలకు పలువురు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారు. వేదాటి సత్యనారాయణశర్మ, ఎర్రం సురేష్ సంధ్య, మధురిక ధీరజ్ కుమార్, కెజయప్రద, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ రిత్య బదిలీలు తప్పనిసరి

**-ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి,**

**జడ్‌పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి**

మోటకొండూర్ ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ రిత్య బదిలీలు తప్పని సరి అని, ఉద్యోగంలో ఆటుపోట్లు తట్టుకొని నిలదొక్కుకున్నప్పుడే ఉద్యోగానికి సరైన న్యాయం చేయగలుగుతారని ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, జడ్‌పీటీసీ పల్లా వెంకట్ రెడ్డిలు అన్నారు. శనివారం మెటకొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ.వీరాస్వామి బదిలీపై వెల్లడం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని, మాట్లాడుతూ.. మోటకొండూరు మండలంను గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. బదిలీ వెళుతున్న ఎంపీడీఓ వీరాస్వామి మాట్లాడుతూ.. ఉద్యోగ రిత్య సమయపాలన పాటిస్తూ మండలంను ఆదర్శంగా ముందుకు తీసుకెళ్ళడం తన ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ఎంపీడీఓ వీరాస్వామిని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,



పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఇందిర, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, కోఆప్షన్ మెంబర్ బురాన్, ఎంపిఓ కిషన్, ఏపిఎం సత్యనారాయణ, ఏఓ సుజాత, హార్టికల్చర్ అధికారి నజీమ, ఏపిఓ అరుణకుమారి, ఈసి గోవర్ధన్, టిఏలు స్వామి, చంద్రమోహన్, మంగ, ఎంపీటీసీలు జ్యోతి లక్ష్మి, అంజిరెడ్డి, స్వప్న సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్‌లు అమరేందర్ రెడ్డి, గీత శ్రీశైలం, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ ఇంద్రవెల్లి ప్రకాష్‌కు ఘనంగా సన్మానం

గుండాల ప్రభాతవార్త:



ఇటీవల ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన ఇంద్రవెల్లి ప్రకాష్‌ను మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అఖిల పక్షాల నాయకులు, యువజన సంఘాల సభ్యులు సన్మానించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎస్ఐ ఇంద్రవెల్లి ప్రకాష్ అంకితభావంతో పనిచేసి ఆనతి కాలంలోనే ప్రజల అభిమానులు చూరగొనడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో పాటు ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ ఎండి ఖలీల్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పందరి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు ధార సైదులు, నాయకులు గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, కోల్కొండ రాములు, జటంగి రాజు, గూడ మధుసూదన్ గౌడ్, గడ్డమీద మహోదయ, గోపాల్ దాస్ వెంకన్న, కారు పోతుల సాయి, మొగిలి పాక రవికుమార్, జంపాల సోమన్న, దంతూరి మల్లయ్య, బడక వెంకన్న, డాక్టర్ యాదగిరి పాల్గొని సన్మానించారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌ను ఉపాధ్యాయులు శ్రీనివాస్, టాలెంట్ టెస్ట్ మండల ఇన్చార్జి బిక్షమయ్య, ఉపాధ్యాయులు డిఎస్ చారి, జరీనా, రవీందర్, సత్తిరెడ్డి, శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, దశరథ రెడ్డి, రమేష్ రెడ్డి నిర్వహించారు.

**యాద్రాద్రి భువనగిరి వార్త**

# విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి

గుండాల ప్రభాతవార్త:
ఆలేరు నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి నిర్వహిస్తున్న విజయ్ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన గుండాల మండల కేంద్రంలోని గ్రంథాలయంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్ అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి, గంగాపురం కిషన్ రెడ్డి విజయ్ సంకల్ప యాత్ర మన ఆలేరు అసెంబ్లీ నుండి వెళుతున్న సందర్భంగా గుండాల మండలం నుండి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు విజయ్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఏర్రగోల్ల నర్సింహ, విష్ణు, ముత్యం సోమయ్య, కాలి శ్రీను, శ్రీకాంత్, ప్రభాస్ రాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్ల ప్రాజెక్టు విషయంలో అపోహలు వద్దు

తుర్కపల్లి ప్రభాతవార్త:



గంధమల్ల ప్రాజెక్టు విషయంలో గ్రామ ప్రజలు అపోహలు చెందవద్దని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, మాజీ సర్పంచ్ ఎలగల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. శుక్రవారం అసెంబ్లీలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గత ప్రభుత్వంలో ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని అన్నారని, అట్టి విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి గ్రామంలో ప్రజలకు లేనిపోని అపోహలు కలిగిస్తున్నారని, ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గంధమల్ల ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ 9.8 టీఎంసీలు అని ప్రచారం చేసారని, దానికి గంధ మల్ల గ్రామస్తుల అందరం కలిసి 5 సార్లు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనితా రామచంద్రన్‌కు వినతిపత్రాన్ని ఒదజేసి, 1.2 టీఎంసీలు చేసి ఉన్న చెరువునే పెద్దదిగా చేసి కొత్త కట్టను నిర్మించాలని కోరినట్లు తెలిపారు. అట్టి విషయాన్ని ప్రస్తుతం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీలో ఉన్న చెరువునే పెద్దగా చేస్తామని అన్నారని తెలిపారు. గ్రామంలో ఒక ఇల్లును కూడా పోకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎడమ కాలువ జగదేవ్పూర్ నుండి రాజాపేట మండలానికి కుడి కాలువ, ఏమిని చెరువు నుండి బేగంపేట మీదుగా ఆలేరు మండలానికి కాలువలను ఏర్పాటు చేసి నీటిని పంపుతామని అన్నారని తెలిపారు. గంధమల్ల గ్రామం కోల్పోయే ప్రమాదం ఉంటే గంధమల్ల అభివృద్ధికి రూ.15లక్షల మంజూరి ఎందుకు చేస్తారని అన్నారు. గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వంలో గంధమలుకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు వచ్చిన నిధులను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, యువ నాయకులు గజం వంశీకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

కులగణన పట్ల రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన బిసి హక్కుల సాధన సమితి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏనాడో బ్రిటిష్ పాలనలో చేసిన కులగణన తప్ప ఈనాటి వరకు స్వాతంత్ర భారతంలో కులగణన ఏ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కులగణన కసం బిసి హక్కుల సాధన సమితి తరుపున అనేక ధర్నాలు, రాస్తారోకోలు, వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో చలనం లేకపోయిందన్నారు. ఈనాడు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు కులగణనకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంపట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ కులగణన కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తే బాగుంటుందని దేశవ్యాప్తంగా ఏ కులానికి ఎంత జనాభా ఉన్నారో తెలిస్తే అదే దామాషా పద్ధతి లో కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ రూపొందించి వారికి రాజకీయ రిజర్వేషన్లతోపాటు ఆర్థికపరమైన స్వావలంబన చేకూరనుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల సత్యం, ఎల్లబోయిన సింహాద్రి, చిలకరాజు శ్రీను తదితరులున్నారు.

# కులగణన తీర్మానం పట్ల హర్షం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ సమావేశాలలో బిసి కులగణన తీర్మానం ఆమోదించడం పట్ల బిసి సంఘం నాయకులు పుప్పాల రవికుమార్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిసిశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు బిసి సంఘం తరపున కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు కీర్తి రాజశేఖర్, కాసర్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంధకారమైన జీవితాలలో వెలుగులు నింపేది విద్యే

## - టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జస్వాల్

## - ఐఆర్ఎస్ సందీప్ బాగా

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అంధకారమైన జీవితాలలో వెలుగులు నింపేది విద్యేనని ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జస్వాల్, ఐఆర్ఎస్ సందీప్‌బాగా అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్‌ఉడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మోటివేషన్ స్పీచ్ యాన్యువల్ అవార్డ్ పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య హాజరై మాట్లాడారు. నేటి యువతరం సెల్‌ఫోన్ మాయలో పడి వారి బంగారు భవిష్యత్‌ను విస్మరిస్తున్నారన్నారు. విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అది సాధించే విధంగా అడుగులు వేయాలన్నారు. చదువుతోపాటు సంస్కారం నేర్చుకున్న విద్య శాశ్వతంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల వినయ విధేయలతో మెలగాలన్నారు. పేదరికాన్ని జయించే ఏకైక ఆయుధం చదువేనని, విద్యార్థులు చదువుపట్ల నిర్లక్ష్యం చేయరాదని నైనా జస్వాల్ అన్నారు. అదేవిధంగా ఐఆర్ఎస్ సందీప్‌బాగా మాట్లాడుతూ తాను గ్రామీణ ప్రాంతమైన హుజూర్‌నగర్‌లో చదువుకొని నేడు ఐఆర్ఎస్ ఎంపిక అవడానికి గురువులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం మరువులేనిదన్నారు. ప్రతి ఒకరు బాగా చదువుకొని పుట్టిన ప్రాంతానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరుతేవాలన్నారు. జీవితంలో విజయాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మ మర్రెడ్డి, డైరెక్టర్ సరిత, కరసాండెంట్ ఏవి.కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన సంబరాలు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన సంబరాలను శనివారం నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఆస్పత్రిలోని రోగులకు పండ్లను, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొణతం అచ్చిరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ మండలపార్టీ అధ్యక్షులు పంగా శ్రీనివాస్, మండలపార్టీ ఉపాధ్యక్షులు వస్కులసుదర్శన్, ఆకుల జగతయ్య, మండలపార్టీ యూత్ అధ్యక్షులు నందిపాటి హిందుజ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నందిపాటి గురవయ్య,



నాయకులు బాణోతు బాలునాయక్, హుసేన్, లావుడ్య శ్రీనునాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, గంట సైదులు, సుందరయ్య, వజ్రం శేఖర్, దొండపాడు భిక్షమ్మరెడ్డి, మండలంలోని గ్రామసర్పంచ్‌లు,ఎంపిటిసిలు, పార్టీ అధ్యక్షులు, రైతు సంఘం అధ్యక్షులు, పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుజూర్‌నగర్ పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, కెఎల్ఎన్.రెడ్డి, పచ్చిపాల ఉపేందర్, అలీ, ఎర్రంశెట్టి పిచయ్య, చెవుల కవిత, సోమగాని ప్రదీప్, మీసాల కిరణ్‌కుమార్, ములకలపల్లి రాంబాబు, ఇట్టిమల్ల మధు, చింతకాయల మల్లయ్య, వెంకన్న, దొంగరి వీరారెడ్డి, కస్తాల రామకృష్ణ, సోమపంగు రవీందర్, కోలపూడి చంటి, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



విద్యార్థి దశనుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించేలా ప్రణాళికబద్ధంగా చదవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయవాణి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయురాలు జయవాణి మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఉండాలని, విద్యార్థి దశ నుండే తప్పు ఒప్పులను తెలుసుకొని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, ప్రభాకర్, ఆస్మా ముబిన్, శేషగిరి, అన్వేష్, శైలజ, దీనారాణి, వసంతరావు, జనార్దన్‌రెడ్డి, శేఖర్, అశోక్, మున్నీబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీసేవలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా పల్లకీసేవలు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రక్తహీనతపై అవగాహన

తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

విద్యార్థుల్లో రక్తహీనత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ పూర్ణచంద్రుడు శనివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమియా రహిత తెలంగాణ లక్ష్యంగా, ఎనిమియా ముక్త్ భారత్‌లో భాగంగా నాగార్జునసాగర్ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్య బృందం వారిచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్తహీనత పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. మొత్తం 110మందికి పరీక్షలు నిర్వహించి వారిలో ఒకరికి తీవ్ర లోపం ఉన్నట్లుగా, 26 మందికి స్వల్ప రక్తహీనత ఉన్నట్లుగా గుర్తించారు. వీరికి ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్, అల్బెండోజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, అమరావతి ఫార్మసిస్ట్ నాగలక్ష్మి, ఏఎన్ఎం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నోవా, పీఈటీ సునిత, రెడ్యానాయక్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 20న బొడ్డుగూడెం స్టేజి సమీపాన ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు బోల్తా పడి మండలంలోని చిన్న పడిశాల గ్రామానికి చెందిన చుక్క యాకమ్మ మృతి చెందింది. ఆమెకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును ఆమె భర్త పాపయ్యకు శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో కేసీఆర్ జన్మదిన సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ అంజయ్య, నాయకులు ఒర్సు పురుషోత్తం, కిరణ్, అర్జున్, రాములు, సోమన్న, అంజయ్య, పాపయ్య, నరేందర్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

అడ్డగూడూరు ప్రభాతవార్త:



పురుగుల మందు తాగి మహిళా మృతి చెందిన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకుల వివరాల ప్రకారం... మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కప్పల నర్సమ్మ(45) ఆమె భర్త యాదయ్యతో కలిసి గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవారు. కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తడంతో ఉపాధి కొరకు హైదరాబాదుకు వెళ్లారు. శనివారం స్వగ్రామానికి వస్తూ అడ్డగూడూరు పట్టణ శివారు చెరువుకు వెళ్లే దారిలో రోడ్డు ప్రక్కన చనిపోయి ఉన్న నర్సమ్మ మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తంగా మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకున్న టాడి కార్పొరేషన్

మోత్కూరు,ప్రభాతవార్త:

మోత్కూర్ మండలం రాజన్నగూడెం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సూదగాని లక్ష్మయ్య గౌడ్ వృత్తిరీత్యా తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు మోకుజారి క్రిందపడి మృతి చెందాడు. వారికి దహన ఖర్చుల నిమిత్తం సహాయంగా రూ.25వేల చెక్కును టాడి కార్పొరేషన్ నుండి మంజూరు కాగా, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయ రాములు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోల్కాపురి శ్రీకాంత్ గౌడ్ శనివారం చెక్కును వారి ఇంటికి స్వయంగా వెళ్లి వారి భార్య సుదగాని యాదమ్మకి అందించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు పరకాల అంజయ్య, టీసీఎస్ అధ్యక్షులు బేసు సత్యం, బీసు నర్సింహ, కృష్ణ, సుధగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కులగణన తీర్మాణం పట్ల హర్షం

మోత్కూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కులగణనను చేపట్టాలని ప్రభుత్వం తీర్మానం చేయడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమి తి(బీ ఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కులగణను తీర్మానం ప్రవేశ పెట్టడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు

మాద్దులపల్లి ప్రభాతవార్త:

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు. మండలంలోని వాగుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిఎస్ 05 ఎఫ్ఎల్ 9347 నెంబర్ గల ట్రాక్టర్‌ను శనివారం ఆగామోత్కూర్ గ్రామ శివారులో పట్టుకొని తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ జక్కుల మధుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






## సిపిఐ ఆధ్వర్యంలో ఎస్ఐకు సన్మానం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



నేరేడుచర్ల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌నాయక్‌ను శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్య.కా.నం. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రవీందర్‌నాయక్ ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసే విధంగా ఆయా గ్రామాలలో ఉన్న స్థానికులు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి సమిష్టి బాధ్యతతో సిసి కెమెరాలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐనిసన్మానించిన వారిలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పాలకవీడు మండల కార్యదర్శి ముల్క జానయ్య, నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్య.కా.నం. జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌గా మేనేజర్ ఎ.అశోక్‌రెడ్డి పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం కూరగాయల వ్యాపారస్తులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కూరగాయల, పండ్ల వ్యాపారస్తులు రోడ్డ మీద ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా పారిశుద్ధ్యం పాటించాలని సూచించారు. కర్రి సూరిబాబు మాట్లాడుతూ నేరేడుచర్లలో కూరగాయలు, పండ్లకు, మటన్, చికెన్‌కు వేర్వేరుగా ప్రత్యేక మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్‌ను కోరారు. ఈ సమావేశంలో కర్రి సూరిబాబు, కర్రి సతీష్‌రెడ్డి, ఆకుల సరిత,అమరారపు భిక్షం, బంకు శ్రీను, బిఆర్‌కె.శ్రీను, వెంకటేశ్వర్లు, రవి, అయ్యప్ప, రహీమ, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, పూలపెల్లి జనార్ధన్‌రెడ్డి, నాగులపల్లి దేవగిరి, మాదాన్ ఆంటోని, గూడెపు పరమేష్, బాలెంల బాబు మహాజన్, బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్, సూరారం రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారికి తలంబ్రాలు సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుఝామున నిర్వహించిన స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారికి తలంబ్రాలను సమర్పించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. స్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్న వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ ఉపసర్పంచ్ కోమటిరెడ్డి రామిరెడ్డి, కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు జిట్టా చంద్రకాంత్, కాకులారపు బొర్రెడ్డి, రెముడాల మధు, ఏళ్ల మల్లేశం, గంటా శ్రీనివాస్ రెడ్డి, పోషబోయిన నరసింహ తదితరులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## ఆకలిని తీర్చడమే ఉత్తమమైన సేవ - ఎల్‌వి

### భక్తులకు అన్నప్రసాదవితరణ కార్యక్రమం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



ఎవరికైనా ఎంత డబ్బు ఇచ్చిన తృప్తి ఉండదు కానీ కడుపునిండా భోజనము పెట్టడమే అన్నింటికన్నా ఉత్తమమైన సేవ అని ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త ఎల్‌వి కుమార్ అన్నారు.యల్లారెడ్డిగూడెం చెర్వుగట్టు ఆర్చి వద్ద ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి సత్రం మరియు వృద్ధాశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు తరలి వస్తున్న అశేష భక్త జనం కోసం చేపట్టిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెల అమావాస్యకు వచ్చే భక్తులకు అందించే విధంగానే కళ్యాణోత్సవానికి, ఉత్సవ రోజులలో వచ్చే భక్త జనుల కొరకు ప్రతి రోజు ఈ కార్యక్రమాన్ని చేపడతామని సత్రం నిర్వాహకులు మీలా సోమయ్య, రంగా శేఖర్ తెలిపారు.కార్యక్రమంలో సత్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## తెలంగాణ శ్రీశైలం చెర్వుగట్టు - బత్తుల లక్ష్మారెడ్డి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

భక్తుల కడగండ్లను తీర్చే మూడుగుండ్లతో కూడిన చెర్వుగట్టు పుణ్య క్షేత్రం తెలంగాణ శ్రీశైలం అని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం బ్రహ్మముహూర్తంలో నిర్వహించిన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి ఆయన హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శ్రీశైలంగా భాసిల్లుతున్న చెర్వుగట్టులో కళ్యాణోత్సవాన్ని తిలకించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు.కార్యక్రమంలో చెర్వుగట్టు మాజీ సర్పంచ్ నియోజకవర్గ నాయకులు నేతకాని కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేశ్, పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వంటెపాక శివ, మిట్ట వెంకట్ రెడ్డి, కుకుట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో నేడు .....

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

తెల్లవారుఝామున శేషవాహనముపై సేవాకార్యక్రమం, గవ్వాంత మార్జనలు,సూర్యనమస్కారాలు,రుద్రహోమం, సరస్వతీ పూజ, ఆంజనేయస్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, దీక్షా హోమము, శ్రీ సూక్త హోమములు, రాత్రి తెల్లవారితే సోమవారం " శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు", పర్వతవాహన సేవ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్ కోరారు.

# మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన వేడుకలను శనివారం నాడు బీఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు మండలంలో అన్ని గ్రామాలల్లో ఘనంగా నిర్వహించారు, కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు చిట్టిమల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకలకు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్మూరి వల్లపురెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు, అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి రా ష్ట్రం తెచ్చిన పోరాట యోధుడు కేసీఆర్ అన్నారు, అలాంటి కేసీఆర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవా లయంలో కార్యకర్తలలు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుళ్లను ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీను,సీనియర్ నాయకులు పాల్వాయి రంగారెడ్డి, జెల్లవెంకటేశ్వర్లు, యర్ర యాదగిరి,బొల్లిగోర్ల కొండల్ యాదవ్, రహీం, గిరివెంకటయ్య,పిల్లి రామయ్య, బోల్లిగోర్ల కోటి,పేర్ల రవి,పిల్లి కృష్ణయ్య, నారయణదాసు వెంకన్న,పాపయ్య, వెంకటేశ్వర్లు, జనార్ధన్, పెద్దరామలింగయ్య, హరి, అనిల్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడకలు

.....ప్రజల మన్ననలు పొందిన నాయకుడు కెసిఆర్

..... రవీంద్రకుమార్



**దేవరకొండ,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ప్రజల మన్ననలు పొందిన నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ వద్ద జరిగిన కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలలో రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిపించి , రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా ,తెలంగాణ అభివృద్ధిలో పునర్నిర్మాణానికై అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు కెసిఆర్‌అని, ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకుని అందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించి, ప్రజల హృదయాలలో కెసిఆర్ చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయని,అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ది పొందే విధంగా పాలించిన ఘనత బిఆర్ఎస్‌కు, మాజీ సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ వేడుకలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,మండలాధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్ కౌన్సిలర్లు అంజి గౌడ్,జయప్రకాష్‌నారాయణ.మహ్మద్ రైస్,చెన్నయ్య, శ్రీనివాస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 70వ పుట్టిన రోజు వేడుకలు ఎంపిటిసి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అభిమానులు కార్యకర్తల మధ్య కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ప్రజా జీవితంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు ఉపాధ్యక్షులు వెలుగు రవి, రైతు సంఘం అధ్యక్షులు కుప్పు పృధ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య, మాజీ సర్పంచులు వడ్త్యా నాగరాజు నాయక్, మండలి రాములు, మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, తరి వెంకటయ్య, కామల్ల రాములు, రేపాక పుల్లయ్య, నియోజకవర్గ మైనార్టీ నాయకులు సయ్యద్ మియా, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ సిరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మండల యువజన నాయకులు కూనూరు సైదిరెడ్డి, వనమాల మహేందర్, బానాల రామకృష్ణారెడ్డి, ఇస్మాయిల్, వెలుగు నవీన్, కుందారపు యాదగిరి, భాస్కర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపల్లి రాములు మృతి బాధాకరం

... మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


**చింతపల్లి ,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామానికి చెందిన కంబాలపల్లి రాములు మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆంఎస్ పార్టీ అధ్యక్షులు , దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం హరిజనాపురం గ్రామంలో రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుల నట్వ గిరిధర్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ఉజ్జయిని విద్యాసాగర్ రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చింతపల్లి ,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని సాయిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య మృతి బాధాకరం అని పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్త అన్నారు. శనివారం వెంకటయ్య, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.గ్రామ సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్ 5వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎం.మల్లేపల్లి మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య యాదవ్, పికె మల్లేపల్లి మాజీ సర్పంచ్ అమర్‌నాథ్ గౌడ్,మునుకుంట్ల శ్రీనివాస్, యాచారం సత్యనారాయణ, గండేటి జంగయయ,మునుకుంట్ల యాదయ్య, తదితరులు ఉన్నారు.

# మైనింగ్ విస్తరణకు మెజార్టీ వ్యక్తుల ఆమోదం






- అభిప్రాయాలను యధాతథంగా పర్యావరణ శాఖకు పంపుతాం
- హాస్పటల్ ఏర్పాటుకు కృషి
- ప్రభావిత ప్రాంతాలకు మినరల్ ఫండ్
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకటరావు

మఠంపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మండలంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమ మైనింగ్ విస్తరణకు శనివారం మైనింగ్ విస్తరణ ప్రాంతంలోప్రజాభిప్రాయ సేకరణను సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకటరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణలో ఎక్కువమంది మెజార్టీ సభ్యులు విస్తరణకు అనుకూలంగా మద్దతుతెలిపారు. 56మంది మాట్లాడగా 53 మంది మైన్స్ విస్తరణకు అనుకూలంగా, ముగ్గురు వ్యతిరేకంగా మాట్లాడారు. 326.58 హెక్టార్లలో మైన్స్ విస్తరణ చేపట్టనున్నారు. దీని ద్వారా 3.3 మిలియన్ టన్నుల నుండి 5.04 మిలియన్ టన్నుల సున్నపురాయిని తీసుకునేందుకు మైనింగ్ విస్తరించనున్నారు. మాట్లాడిన వారిలో అత్యధికులు స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, పరిశ్రమలో 20ఏళ్లగా పని చేస్తున్న వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్య, వైద్యంపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చెట్లు విరివిగా నాటాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు వ్యక్తపరిచిన విషయాలను రికార్డ్ చేయడం జరుగుతుందని, అవన్నీ యధాతథంగా పర్యావరణశాఖకు పంపుతామన్నారు. లేవనెత్తిన అంశాలలో ముఖ్యంగా వైద్యం గురించి హాస్పటల్ ఏర్పాటు చేయాలని కోరారని, పరిశ్రమవారితో మాట్లాడి హాస్పటల్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రభావిత గ్రామాలలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు డాక్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మినరల్ ఫండ్ విషయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన చర్చించి ఆ నిధులు ప్రభావిత గ్రామాలకే ఖర్చు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. వెంటనే పర్యావరణ అధికారులు, రెవిన్యూ సిబ్బంది జాయింట్‌గా పరిశ్రమపరిధిలోని ప్రభావిత గ్రామాలను గుర్తించి ఎక్కువ ప్రభావితమయ్యే గ్రామాలకు రెడ్ జోన్, గ్రీన్ జోన్లను తయారు చేయాలని, సిఎస్‌ఆర్ ఫండ్స్ గ్రామాలలో వినియోగిస్తున్నపుడు చేసిన పని వద్ద సిఎస్‌ఆర్ ఫండ్స్‌తో నిర్మించిన రోడ్లు అని సూచికబోర్డ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొందరు రైతులు తమ భూములు కోల్పోయమని చెప్పడంతో వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని పరిశ్రమ అధికారులను ఆదేశించారు. పెదవీడు గ్రామానికి చెందిన వేముల పద్మ, మరికొంతమంది ప్రజాభిప్రాయ సేకరణపై హైకోర్టులో పిటిషన్ వేశారని, హైకోర్టు వారు పిటిషనర్లను నేరుగా ప్రజాభిప్రాయసేకరణలో పాల్గొనాలని ఆర్డర్ ఇచ్చారని వారికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చేందుకు పలుమార్లు డయాస్ వద్దకు పిలిచినా వారు అందుబాటులో లేరని తెలపడంతో అవసరమైతే వారు లిఖితపూర్వకంగా తమకు వారి అభిప్రాయాన్ని తెలపవచ్చని చెప్పారు. అనంతరం పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో వ్యక్తపరిచిన విషయాలను అధికారులు సూచించిన మేరకు తమ పరిశ్రమ ద్వారా విద్య, వైద్యం, ఉపాధితోపాటు ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు అడిగిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని వాటి పరిష్కారం కోసం తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, పర్యావరణ ఈఈ సురేష్‌బాబు, తహసిల్దార్ మంగ, డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, హుజూర్‌నగర్, కోదాడ సిఐలు జి.చరమందరాజు, రజితారెడ్డిల ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పి చందనాదీప్తి




మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ఈనెల 20న రెండోసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పి చందనాదీప్తి పరిశీలించారు. సుమారు 36వేల కోట్ల రూపాయలతో నిర్మించనున్న యాదాద్రిథర్మల్ పవర్‌ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ, హరితట్రిబ్యునల్ కొన్ని అభ్యంతరాలను లేవనెత్తి పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వాలంటే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలంటూ పేర్కొన్న నేపధ్యంలో ఈనెల 20న ప్రజాభిప్రాయ సేకరణ కోసం జెన్కో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం విలువైన తమ భూములను కోల్పోయిన రైతులు కొందరు తమకు పరిహారం అందలేదంటూ, అనర్హులకు పరిహారం అందజేశారంటూ గత కొన్ని ఏళ్లుగా అనేక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పూర్తిస్థాయి పరిహారం అందజేయాలంటూ ఆర్డీఓ కార్యాలయం చుట్టూ ఇంకా రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఈ నేపధ్యంలో ఈనెల 20న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో తమ సమస్యలను,డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకపోతామంటూ తాళ్లవీరప్పగూడెం, వీర్లపాలెం, నర్సాపురం, పుట్టలగడ్డ, శాంతినగర్ తదితర గ్రామాల ప్రజలు కొందరు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా సాగేందుకు జిల్లా ఎస్‌పి అధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టేలా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి చందనాదీప్తి ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు నిర్వహించాల్సిన విధి విధానాలపై అధికారులకు తగు సూచన చేసినట్లు సమాచారం. బారికేడ్ల ఏర్పాటు, ఎంతమంది సిబ్బందిని కేటాయించాలనే విషయాలతో పాటు, ఘర్షణలకు పాల్పడే వారిపై ముందస్తు చర్యలకు సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, వైటిపిఎస్ డిఎస్‌పి రవీందర్, సిఐ కరుణాకర్, రూరల్ సిఐ వీరబాబు, ఎస్‌టిపిఎఫ్ అధికారులు, జెన్కో ఎస్ఈ సమ్మయ్య, బుచ్చయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేళ్లచెరువు జాతర రూ.కోటి నిధులను సద్వినియోగం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు**



మేళ్లచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 8నుంచి 5 రోజులపాటు జరుగు మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవముల, బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు పరిశీలించారు. ప్రభుత్వం నుంచి స్వయంభు దేవాలయమునకు రూ.కోటి నిధులను మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేయించారని ఇట్టి నిధులను దేవాలయంలో అభివృద్ధి కార్యక్రమాలకు, భక్తులకు సౌకర్యాలకు సద్వినియోగం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. 5 రోజులపాటు పాల్గొనే లక్షలాదిమంది భక్తులకు అసౌకర్యం జరగకుండా చూడాలని కోరారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్యూలైన్ల ఏర్పాట్లు, లైటింగ్ ప్రభల ఏర్పాట్ల స్టేజ్, ఎద్దులపందేముల, ఆటల పోటీలను నిర్వహించు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు.బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర అన్ని విధాలుగా జయప్రదం అయ్యేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వరరెడ్డి, సివరజితారెడ్డి, తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎస్ఐ పరమేష్, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కొండారెడ్డి, నర్సింహారెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ధర్మకర్తలు, తిరునాళ్ల జాతర కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టిలోని మాణిక్యాల వెలికితీతకు క్రీడలు దోహదం

**-ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**






గుండాల ప్రభాతవార్త:గ్రామీణ క్రీడోత్సవాలు మట్టిలో దాగి ఉన్న మాణిక్యాల వెలుగుతీతకు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోత్కూర్ పాత స్థాయి తాలూకా గ్రామీణ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఎగురవేసి, విద్యార్థుల యొక్క గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు జాతీయ సమైక్యతకు తోడ్పడతాయన్నారు. ఆదరణ లేక తరిగిపోతున్న క్రీడ ఉత్సవాలను ప్రోత్సహించేందుకు స్థానికులు పార్టీల తారకతమ్యం లేకుండా ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేక్షకులను క్రీడాభిమానులను అబ్బురపరిచే తరహాలో మోత్కూర్ సెయింట్ ఆన్స్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నృత్యాలు, అందరిని అలరించాయి. ఈ క్రీడోత్సవాలు విద్యార్థులకు ఎంతో విలువైన జీవిత పాఠాలు నేర్పుతాయన్నారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, ఎండీఓ రాధిక, తహసిల్దార్ జల కుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షరిఫొద్దిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరనరపు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.